ఇసుక డంప్ సీజ్

అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక

జైపూర్, ఫిబ్రవరి 12: జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో ఓ ఇంటి వద్ద అక్రమంగా నిల్వచేసిన 17 ట్రాక్టర్ల ఇసుకను సోమవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ముదిగుంట సమీప వాగు నుంచి అనుమతి లేకుండా తీసుకువచ్చి నిల్వ చేస్తున్నారని, అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తహసీల్దార్ రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు లారీలు సీజ్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 12: ఓవర్‌లోడ్ తో వెళ్తున్న రెండు లారీలను సోమవారం మంచిర్యాల రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. కోటపల్లి మండలం పలుగుల క్వారీ నుంచి రెండు ఇసుక లారీలు ఓవర్‌లోడ్‌తో మంచిర్యాలకు వస్తున్నాయని సమాచారం మేరకు జిల్లా కేంద్రంలోని సున్నంబట్టివాడ వద్ద ఆర్టీఏ అధికారి శ్రీకాంత్ తనిఖీలు నిర్వహించారు. రెండు లారీలు ఓవర్ లోడ్‌తో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లారీ ఓనర్, డ్రైవర్, సంబంధిత క్వారీ పైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో సీనియర్ ఎంవీఐ వివేకానంద రెడ్డి, హోంగార్డులు నాగరాజు, నరేశ్ పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి

కోటపల్లి, ఫిబ్రవరి 12 : విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ లక్ష్య సాధన కోసం చదువును కొనసాగించాలని కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కపిల్ పనకంటి అన్నారు. చదువుపై ఏకాగ్రత పెట్టేందుకు అవసరమైన పుస్తకాలను పాఠశాల హెచ్ఎం కే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు బాణాల లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు.

అండర్ బ్రిడ్జి నిర్మించాలి

• ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్‌కు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వినతి

తాండూర్, ఫిబ్రవరి 12 : మండల కేంద్రం గుండా వెళ్తున్న జాతీయ రహదారిపై తాండూర్ పెట్రోల్ పంప్ సమీపంలో డీ ప్రెస్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సోమవారం హైదరాబాద్‌లో ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. జాతీయ రహదారి దాటేందుకు సమీపంలో మార్గం లేక ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీలు సిరంగి శంకర్, సూరం రవీందర్ రెడ్డి, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ఈసా, తదితరులు ఉన్నారు.

నేషనల్ హైవే రీజనల్ మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపిక

పురస్కారం అందజేస్తున్న డీఈవో యాదయ్య

దండేపల్లి, ఫిబ్రవరి 12 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలో సేవ్ వాటర్-సేవ్ లైఫ్ అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని గుడిరేవు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అంజి (9వతరగతి) 2వ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంచిర్యాల డీఈవో యాదయ్య పురస్కారం అందజేశారు. గైడ్ టీచర్ సల్మా, విద్యార్థి అంజిని హెచ్ఎం అభినందించారు.

మార్కండేయ జయంతి

దండేపల్లి, జనవరి24: దమండల కేంద్రంలోని పద్మశాలీ కులస్తుల ఆరాధ్య దైవమైన మార్కండేయస్వామి మహర్షి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పద్మశాలీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వడ్డెపల్లి దేవయ్య, అలిశెట్టి లక్ష్మణ్, సంఘ నాయకులు బూర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగాధర్, మురళి, శంకర్, రామస్వామి, దేవేందర్, సత్యం, తిరుపతి, శంకరమ్మ, విజయ, పద్మ, తదితరులున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 12 : నస్పూర్ కాలనీలోని లక్ష్మి గణపతి శివ మార్కాండేయ దుర్గామాత ఆలయంలో మార్కండేయ జయంతిని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సిరిపురం రామన్న, పద్మశాలీ సంఘం సేవా సమితి నస్పూర్ మండల అధ్యక్షుడు చిలగాని బొడ్డయ్య, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు మహేశ్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం మ్యాక్స్‌క్యూర్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఉచిత కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయ కమిటీ కోశాధికారి కుసుమ శంకర్, సలహాదారు శరబంధం, ఉపాధ్యక్షుడు ఆడేటి రా జయ్య, పాటేటి శంకరయ్య, మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, పద్మశాలీ సంఘం కో శాధికారి రాజాబాబు, సురేశ్, రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, ఏరియా ఉపాధ్యక్షుడు కుందారపు రమేశ్, సంపత్ పాల్గొన్నారు.

ఐటీఐలో పీఎంఎన్ఏఎం మేళా

మందమర్రిరూరల్ ఫిబ్రవరి 12 : మందమర్రి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(గవర్నమెంట్ ఐటీఐ)లో సోమవారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహించారు. ఈ మేళాలో సుమారు 90 మంది అప్రెంటిస్‌షిప్ విద్యార్థులు హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రీమియర్ సోలార్ కంపెనీ, కరీంనగర్ నుంచి ఆదర్శ ఆటోమోటివ్స్ లిమిటెడ్ సంస్థలు అర్హులైన 45మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జీ దేవానంద్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్ సునీల్, శ్రీరాంపూర్ ట్రైనింగ్ ఆఫీసర్ జగన్మోహన్‌రెడ్డి కంపెనీ ప్రతినిధులు సాయితేజ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు..!

ప్రజావాణిలో అధికారులు హాజరుకాక ఖాళీగా ఉన్న కుర్చీలు

జన్నారం, ఫిబ్రవరి 12 : జన్నారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరుకాకపోకవడం, మరోవైపు ఫిర్యాదుదారులు లేకపోవడంతో వెలవెబోయింది. అధికారులు సకాలంలో హాజరుకానప్పుడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం ఎందుకని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 12 : ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో టీ శ్రీనివాస్ సూచించారు. చెన్నూర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇఫ్తేకర్ అలీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీ మాధవి, ఎంబీ ఏఈ ఏ.సరిత, ఉపాధిహామీ ఏపీవో జీ గంగాభవాని, ఐకేపీ ఏపీఎం బీ ప్రమీల, పంచాయతీ రాజ్ విభాగం డబ్ల్యూఐ బీ వేణుగోపాల్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎన్.లలిత, ఎంపీవో ఎండీ అజ్మత్ అలీ, అధికారులు, తదితరులున్నారు.

తాండూర్ మండలంలో..

తాండూర్, ఫిబ్రవరి 12 : తాండూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు తమ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ తెలిపారు. గతంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను దశల వారిగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి క్రమం తప్పకుండా అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు.

టీఎన్జీవో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన టీఎన్జీవో నూతన కార్యవర్గం

హాజీపూర్, ఫిబ్రవరి 12 : తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆ సంఘ భవన కార్యాలయంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సంద అశోక్ తెలిపారు. అధ్యక్షుడిగా గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీపతి బాపు రావు, కోశాధికారిగా ఏ సతీశ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బీ శ్రావణ్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి ఎండీ యూసుఫ్‌తో పాటు నలుగురులు ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రెటరీలు, ఈసీ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా టీఎన్జీవో కేంద్రం సంఘం ఫారెస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పొన్న మల్లయ్య వ్యవహరించారు. ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు, ఉద్యోగులు సన్మానించారు.

సింగరేణి

ఎస్సార్పీ 1 మేనేజర్‌పై సోషల్ మీడియాలో పోస్టు సరికాదు

• సీఎంవోఏఐ శ్రీరాంపూర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న అధికారులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 12 : శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గని మేనేజర్ విజయ్‌కుమార్ ఫొటోతో సోషల్ మీడియాలో 'ఓం శాంతి, మేనేజర్ ఇక లేరు' అని పోస్టు చేయడం వల్ల అధికారులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారని శ్రీరాంపూర్ ఏరియా సీఎంవోఏఐ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియా సీఎంవోఏఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్పీ 1గనిలో పనిచేసే కొట్టె వెంకటేశ్ మేనేజర్ విజయ్‌కుమార్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేయడాన్ని సీఎంవోఏఐ వ్యతిరేకిస్తుందన్నారు. ఇలాంటి చర్యలతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావన్నారు. కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. వెంకటేశ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతుడై విధులకు హాజరు కావాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్ల మధ్య విబేధాలతో అధికారులను బాధ్యులను చేయడం సరైంది కాదన్నారు. ఈ సంఘటనపై యాజమాన్యం సరైన విచారణ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలి

మందమర్రి, ఫిబ్రవరి 12: సింగరేణి సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని సింగరేణి మందమర్రి ఏరియా ఎస్వోటూ జీఎం, మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి సూచించారు. సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం, సివిల్ డిపార్ట్‌మెంట్, ఎంవీటీసీ ఉద్యోగులతో సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల్లో యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఫైనాన్స్ విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆంజనేయులు, సీఎంవోఏఐ జాయింట్ సెక్రటరి రవి, ఏజీఎం(ఈ అండ్ ఎం) రవి, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీజీఎం(సివిల్) శ్రీనివాసులు, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎంవీటీసీ మేనేజర్ శంకర్, ఫారెస్ట్ ఆధికారి రమణారెడ్డి, డీవైపీఎం మైత్రేయబంధు తదితరులు పాల్గొన్నారు.

యోగాలో జిల్లా విద్యార్థికి గోల్డ్ మెడల్

యోగాలో బంగారు పతకం సాధించిన రాహుల్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 12 : సిద్ధిపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్యనమస్కారాల పోటీల్లో జిల్లాకు చెందిన సీహెచ్ రాహుల్ బంగారు పతకం సాధించినట్లు జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కల తిరుపతి వర్మ, మండ శ్రీనివాస్ సోమ వారం సాయంత్రం తెలిపారు. 700 రౌండ్లు చేసి బంగారు పతకం సాధించడం పట్ల అసోసియేషన్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

3న బాడీ బిల్డింగ్ పోటీలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 12 : పట్టణంలోని స్కై జిమ్ ఆధ్వర్యంలో మార్చి 3న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలు జరగనున్నాయి. ఈమేరకు సోమవారం పోటీల పోస్టర్‌ను ఎమ్మెల్యే గడ్డం వినోద్ విడుదల చేశారు. మిస్టర్‌ఐరన్ మ్యాన్ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా), మిస్టర్ బెల్లంపల్లి పోటీలను స్థానికి ఏఎంసీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలు నిర్వహించ డంపై స్కైజిమ్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

జైపూర్, ఫిబ్రవరి12: జైపూర్ మండల పరిషత్ అధికారిగా రెండు సంవత్సర కాలం పని చేసి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో సత్యనారాయణ సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అనిల్ కుమార్, ఎంపీటీసీ లింగస్వామి, నాయకులు మేడి తిరుపతి, గోదారి లక్ష్మణ్, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామగుండం సీపీగా శ్రీనివాసులు

సీపీ శ్రీనివాసులు

ఫర్టిలైజర్‌సిటీ /మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 12: రామగుండం కమిషనరేట్ నూతన పోలీసు కమిషన్‌గా డాక్టర్ ఎం శ్రీనివాసులు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. 2006 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీనివాసులు 2016-18 సంవత్సరాల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేశారు. అనంతరం ఉద్యోగోన్నతి పొంది డీఐజీ అయ్యారు. సీపీ రెమా రాజేశ్వరి ఇటీవల బదిలీతో నూతన సీపీగా శ్రీనివాసులు రామగుండానికి బదిలీ అయ్యారు.

ఎస్ఐల బదిలీ

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 12: జిల్లాలో మరో ఏడుగురు ఎస్ఐలు సోమవారం బదిలీ అయ్యారు. మేకల సంతోష్ ఎస్ఐ-2 సీసీసీ నస్పూర్ పీసీ నుంచి ఎస్‌హెచ్‌వో శ్రీరాంపూర్ పీఎస్‌కు, కే.రాజేశ్ ఎస్‌హెచ్‌వో శ్రీరాంపూర్ పీఎస్ నుంచి వీఆర్ రామగుండం, కే.మహేందర్ ఏటీటీ నుంచి మంచిర్యాల టౌన్ పీఎస్, ఎస్ఐ 2 మంచిర్యాల టౌన్ పీఎస్‌కు, కే.నరేశ్ ఎస్‌హెచ్‌వో కన్నెపల్లి నుంచి ఎస్‌హెచ్‌వో దండేపల్లి పీఎస్‌కు, కే.ప్రసాద్ ఎస్‌హెచ్‌వో దండెపల్లి పీఎస్ నుంచి ఎస్ఐ-3 మంచిర్యాల టౌన్ పీఎస్‌కు, జే.నరేశ్ కుమార్ ఎస్‌హెచ్‌వో హాజీపూర్ పీఎస్ నుంచి వీఆర్ రామగుండంకు, జీ సురేశ్ వీఆర్ రామగుండం నుంచి ఎస్‌హెచ్‌వో హాజీపూర్‌కు బదిలీ అయినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి.

16 ద్విచక్రవాహనాలు సీజ్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 12: మంచిర్యాల బస్టాండ్ సమీపంలో సోమవారం ఆర్‌టీఏ అధికారులు వాహనాలు తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని 16 ద్విచక్ర వాహనదారుల బండ్లను సీజ్ చేశారు. తనిఖీల్లో సీనియర్ ఎంవీఐ వివేకానంద రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, కానిస్టేబుళ్లు, హోంగార్డులున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

జన్నారం, ఫిబ్రవరి 12 : మండలంలోని కిష్టాపూర్ గ్రామా నిరుపేద కుటుంబానికి మందపల్లి నర్సవ్వ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలున్నారు. భర్త నర్సయ్య వికలాంగుడు కావడంతో గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ 18, 300 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు అంకమ్ మహేశ్, సాయన్న, సాగర్, రాజన్న, మల్లేశ్, మురళి, రాజన్న, శంకర్ సత్తన్న, బాపురావు, జగన్ , దేవేందర్ పాల్గొన్నారు.

పాతమామిడిపెల్లిలో..

దండేపల్లి, ఫిబ్రవరి12: మండలంలోని పాతమామిడిపెల్లికి చెందిన బాల్గూరి నీలేశ్ ఇటీవల మృతిచెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మానవతా దృక్పథంతో బీఆర్ఎస్ నాయకులు రూ.8వేల ఆర్థిక సహాయం సోమవారం కుటుంబ సభ్యులకు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, స్థానిక నాయకులు నూర తిరుపతి, పత్తిపాక శ్రీనివాస్, గుర్రాల నరేశ్, ఎల్తపు భానేశ్, గొట్ల రవి తదితరులు ఉన్నారు.

రూ.10 వేల సాయం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 12 : మంచిర్యాల ప్లంబర్ అసోసియేషన్ సభ్యుడి వద్ద పని చేసే వర్కర్ చహరి శైలేశ్ పాప ఇటీవల భవనం నుంచి కిందపడి గాయాలు కాగా సోమ వారం అసోసియేషన్ సభ్యులు రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పొట్టాల మల్లేశ్, ఉపాధ్యక్షుడు సీహెచ్ రాజ్ కుమార్, కోశాధికారి తోకల అంజయ్య, ఉప కార్యదర్శి అట్ల ఆంజనేయులు, ముఖ్య సలహాదారుడు అక్షయ్ కుమార్, చారి, షేర్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

03బిపిఎల్12-మానసిక వైద్యనిపుణులు సునీల్‌కుమార్

బెల్లంపల్లి దవాఖానలో మానసిక వైద్య సేవలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి12: వంద పడకల దవాఖానలో మానసిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. ప్రతి సోమవారం మానసిక వైద్య నిపుణుడు సునీల్ కుమార్ అందుబాటులో ఉంటారని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు చుట్టు పక్కల మండలాల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

కౌన్సిలర్ పదవికి రాజీనామా

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 12: మంచిర్యాల మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్ తన కౌన్సిలర్ పదవికి, దాంతోపాటే బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. సోమవారం తన రాజీనామా పత్రాన్ని కమిషనర్ మారుతీప్రసాద్‌కు, అంతకుముందు మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్యకు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని సేవలు చేసినా అభివృద్ధి పనులు చేసినా ప్రజల నుంచి విమర్శలు వస్తుండడంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆయన వెంట బల్లపెల్లి సత్యనారాయణ, బియ్యాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

మందమర్రి, ఫిబ్రవరి 12: మందమర్రి మున్సిపాలిటీలోని ప్రజలు ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు సోమవారం కోరారు. ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఆస్తి పన్ను చెల్లించడం వీలు కాని వారు నేరుగా తమ కార్యాలయంలో మీ సేవా కేంద్రం, ఇతర ఆన్‌లైన్ పద్ధతుల్లో చెల్లించాలని సూచించారు.

నేడు స్పెల్ విజార్డ్, డ్రామా జిల్లా స్థాయి పోటీలు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 12 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎల్టా (ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఈ నెల 13న జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్టా బాధ్యులు జంబోజు సత్తయ్య, విజయలక్ష్మి, బాబ్జీలు సోమవారం సాయంత్రం తెలిపారు. ఇది వరకే పాఠశాల, మండల స్థాయిలో పోటీలు నిర్వహించామని, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు గైడ్ టీచర్ ఉదయం 9.30 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని కోరారు.

కలుషిత నీరు తాగి 15 మేకలు మృతి

-మరో 15 మేకల పరిస్థితి విషమం

మృతి చెందిన మేకలు

జైపూర్, ఫిబ్రవరి 12: మండలంలోని ఇందారం నజీర్‌పల్లె సమీపంలోగల యూసుఫ్ అనే కాంట్రాక్టర్ ఇటుకల బట్టీ వద్ద సోమవారం సాయంత్రం రసాయనాలు కలిసిన స్టోరేజ్ వాటర్ తాగి సుమారుగా 15 మేకలు మృతి చెందగా మరో 15 అస్వస్థకు గురయ్యాయి. బాధితులు పూజారి సుధాకర్, పూజారి పోషక్క, చెలుకాని సాయిలు, కొరివి రమేశ్‌కు చెందిన మేకలు ఇటుకల బట్టీ వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన ఆయిల్ తయారీ కేంద్రంలోని వాటర్ ట్యాంకుల్లో నుంచి బయటకు వదిలిన కెమికల్ వాటర్ తాగి మృతి చెందాయి. వీటి విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కాగా ఈ ప్లాంట్ వద్ద కొంతకాలంగా 10వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రెండు నీటి ట్యాంకుల్లో నీటిని నిలువ చేసి రసాయనాలు, యూరియా తదితర సరుకులతో ఆయిల్ తయారు చేస్తున్నారు. ఈ ఆయిల్‌ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం. కాగా మేకల మృతిపై బాధితులు ఆందోళన నిర్వహించగా విషయం తెలుసుకున్న ఎస్ఐ ఉపేందర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

షాట్‌పుట్‌లో గురుకుల విద్యార్థికి గోల్డ్ మెడల్

బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

చెన్నూర్, ఫిబ్రవరి 12: భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో చెన్నూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల (బాలుర) పాఠశాల విద్యార్థి కే అఖిల్ తేజ బంగారు పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు సోమవారం తెలిపారు. అండర్-12 విభాగం అథ్లెటిక్స్ పోటీల్లో కే అఖిల్ తేజ షాట్‌పుట్‌లో 11.80మీటర్ల దూరం వేసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ తేజను ప్రిన్సిపాల్ కేవీ ఎం ప్రకాశ్‌రావు, ఏటీపీ నరేశ్, డీడబ్ల్యూ అశోక్‌కుమార్, పీఈటీ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్తమ ప్రాజెక్ట్ తయారీలో బెల్లంపల్లి పాలిటెక్నిక్ ప్రతిభ

ప్రాజెక్టు వద్ద ప్రశంసాపత్రాలతో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 12: ఉత్తమ ప్రాజెక్ట్ తయారు చేసి రాష్ట్ర స్థాయిలో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రతిభ చూపారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగం వార్షిక సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 10న జరిగిన రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైనింగ్ విద్యార్థులు ద్వితీయస్థానం దక్కించుకున్నారు. సివిల్ మైనింగ్ ఇంజనీరింగ్ క్లస్టర్ విభాగంలో మెథడ్స్ ఆఫ్ విన్నింగ్ మెటల్స్ అండ్ ఇట్స్ సస్టేనబులిటీ అంశంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులు ఎంఏ హషీర్ ఉస్మానీ, వీ.మనోజ్, టీ.రవితేజ, పీ. అభినయ్, ఎండీ. యూ సుఫ్, ఆర్. సాయికృష్ణను అభినందిస్తూ హైదరాబాద్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి ఆకూటి పుల్లయ్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఘనంగా లక్ష్మీదేవర, ముత్యాలమ్మ జాతర

కోటపల్లి, ఫిబ్రవరి 12 : కోటపల్లి మండలంలోని ఏదుల్లబంధం గ్రామంలో లక్ష్మీదేవర, ముత్యాలమ్మ జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పట్నాలు వేసి మొక్కలు సమర్పించారు. ఆలయ కమిటీ, ఎంపీటీసీ జేక శేఖర్ ఆధ్వర్యంలో వసతులు కల్పించారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 12 : చెన్నూర్ పట్టణంలోని 17వ వార్డులో లక్ష్మీదేవి బోనాల జాతరను అంగరంగవైభవంగా నిర్వహించారు. లక్ష్మీదేవి ఆలయంలో ఆ వార్డు కౌన్సిలర్ నాయని శ్యామల సతీశ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పట్నాలు వేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ అర్చనా గిల్డా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పలు పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

చెన్నూర్‌టౌబోనాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

కోటపల్లి : అమ్మవార్లకు పూజలు చేస్తున్న భక్తులు

మాడవెల్లిలో పోచమ్మ బోనాలు

కన్నెపల్లి, ఫిబ్రవరి 12 : మండలంలోని మాడవెల్లి గ్రామంలో సోమవారం పోచమ్మ బోనాలను ఆలయ పూజారి అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I,TATIPELLY GIREESH (OLD NAME) S/O RAJESHWAR TATIPELLY R/o H:No : 11-13/1,Old Post Office Road ,Asifabad, Is Here By Declare That, Hence Change My Name As 'TATIPALLI GIRISH' (New Name) Holding Passport No.L7404085 Dt.20-02-2014 To 19-02-2024 Issued At Hyderabad, Hence Declared.

CHANGE OF NAME
★I, PENTA SINDHOORI W/o. VAMSHI KRISHNA DARAVASTU R/o. 2-83/44/D1, INDIRA NAGAR, NIRMAL, TS. HENCE FORTH SHALL BE KNOWN AS DARAVASTU SINDHOORI.
NT-paramesh goud

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677